వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ


PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 318 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/-

## ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

- అప్పుడే సింధూజలాల గురించి ఆలోచిస్తాం
- విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ

ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్‌కు అంతర్జాతీయ సమాజం నుంచి మంచి మద్దతు లభిస్తుందని భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, భారతదేశం సింధు జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయంపై మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేసే వరకూ ఈ ఒప్పందం నిలిపివేయబడుతుందన్నారు. -మిగతా 3 లో



## సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

కాళేశ్వరం వద్ద సీఎం, మంత్రుల పుణ్యస్నానం

- త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువుస
- పత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం
- సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

కాళేశ్వరం,

కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు -మిగతా 3 లో



## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

- ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం
- బీహార్ పర్యటనలో రాహుల్ విమర్శలు

పాట్నా,

దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని -మిగతా 3 లో



## పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

- వాటి రక్షణపై అనుమానాలు ఉన్నాయి
- అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీస్వాధీనం చేసుకోవాలి
- పాక్ కుట్రలను తిప్పికొట్టిన భారత దళాలకు సెల్యూట్
- కాశ్మీర్ పర్యటనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,

బాధ్యతలేని, దుష్ట పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడం ఎంత వరకు క్షేమం అని ప్రపంచ దేశాల్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో గురువారం ఆయన మాట్లాడారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ వద్ద న్యూక్లియర్ ఆయుధాలు ఉండడం ఎంత వరకు సమంజసం అని రాజ్‌నాథ్ అడిగారు. అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ .. పాకిస్థాన్ అణ్వాయుధాలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన -మిగతా 3 లో



## తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలి

- ఆత్మగౌరవాన్ని పెంచాల్సిందిపోయి ఆత్మాభిమాన్ని తాకట్టు పెట్టడం దారుణం
- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్

తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ఆడబిడ్డల ఆత్మాభిమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందనీ, ఈ విషయంలో తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ అందాల పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విదేశీ వనితల కాళ్లను తెలంగాణ -మిగతా 3 లో

## ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?

రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఉందా?



- రాష్ట్రపతి,గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- రాజ్యాంగ ధర్మాసం సమాధానం ఇస్తుందా అన్న ఉత్కంఠ

న్యూఢిల్లీ,

తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల -మిగతా 3 లో



## కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్దరించండి

- యధాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు
- భూములపై మరోమారు విచారించిన సుప్రీం
- విచారణ జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ,

హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ -మిగతా 3 లో


## సున్నా టారిఫ్‌లకు భారత్ అంగీకారం

- నా వల్లే కాల్పుల విరమణ అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ఇండియాలో ఐఫోన్ల తయారీపైనా అక్కసు
- యూఎస్‌తో సంక్లిష్ట చర్చలు : విదేశాంగ మంత్రి

న్యూఢిల్లీ

వాణిజ్య విధానంలో అమెరికాకు భారత్ మోకరిల్లినట్టు తెలుస్తోంది. అమెరికా ఉత్పత్తులకు ఇకపై భారత్‌లో సుంకాలు ఉండవని ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేర్కొనడమే ఇందుకు నిదర్శనం. ట్రంప్ ప్రస్తుతం మధ్యప్రాచ్య దేశాల పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో ఖతార్ రాజధాని దోహాలో వ్యాపారవేత్తల ప్రతినిధుల బృందంతో సమావేశమయ్యారు. ఈ చర్చల్లో ట్రంప్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు భారతదేశంలో ఏదైనా వస్తువు అమ్మడం చాలా కష్టమన్నారు. తాజాగా తమ దేశం నుంచి -మిగతా 3 లో





## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరుల హతం

శ్రీనగర్,

జమ్మూకశ్మీర్ అవంతిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. నాదర్, ట్రాల్ ప్రాంతాల్లో భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగింది. అటవీప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతాబలగాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలోగురువారం -మిగతా 3 లో

## కర్నాటక తరహాలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్

కర్నాటకలో విజయవంతమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణను రూపొంది స్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియా మకం పై గురువారం సచివాలయంలో సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోబోతున్నామనీ, అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ నెల 17 వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగు తుందని పేర్కొన్నారు. ఎంపికైన -మిగతా 3 లో



# సీఎం రేవంత్ రెడ్డి తప్పు ఒప్పుకోవాలి

హైదరాబాద్‌మే 15 ప్రజా స్వేచ్ఛ
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై గురువారం కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అడ్వొకేట్‌ను హెచ్చరించిన సుప్రీంకోర్టు, కంచ గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించిందని తెలిపారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసిందన్నారు. వీటన్నింటికీ తాను బాధ్యుడిని కాదని



రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదని కేటీఆర్ హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై, కంచ గచ్చిబౌలి వ్యవహారంలో చేసిన తప్పులను ఒప్పుకోవాలని సూచించారు. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచ గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవని హెచ్చరించారు. కంచ గచ్చిబౌలి భూములను అమ్మి రూ.10 వేల కోట్ల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మక ద్రోహమేనని స్పష్టం చేశారు. సెలవు దినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనేనని తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందేనని కోరారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టించిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన రూ.10 వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# ఇరాన్‌పై ఒత్తిడి కొనసాగిస్తున్న ట్రంప్



దోహా మే 15 ప్రజా స్వేచ్ఛ
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై ఒత్తిడిని కొనసాగిస్తున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్య ప్రతిష్టంభనకు కేవలం రెండు పరిష్కారాలు మాత్రమే వున్నాయని, అవి-అణు కార్యక్రమంపై ఒప్పందం కుదుర్చుకోవడం లేదా వైమానిక వాడులు ఎదుర్కొనడం ఈ రెండేనని చెప్పారు. కతార్‌లో వాణిజ్య నేతలతో మాట్లాడుతూ ట్రంప్, ఇరాన్ సమస్యను క్రూరమైన పద్ధతిలో కాకుండా తెలివైన పద్ధతిలో పరిష్కరించాలని భావిస్తున్నామని చెప్పారు. తెలివిగా వ్యవహరించడమా లేక క్రూరంగా వ్యవహరించడమా ఈ రెండే మన ముందున్న ప్రత్యామ్నాయాలని చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమంపై దౌత్య ఒప్పందం కుదుర్చుకోవాలని కతార్ అమీర్ షేక్ తమిన్ బిన్ హమద్ కూడా బాగా కృషి చేస్తున్నారని, ఈ విషయంలో ఆయన నిజంగా పోరాడుతున్నారని, అందుకు ఇరాన్ కృతజ్ఞతలు చెప్పాలని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# కళ్లకు గంతలు కట్టి.. నిద్రపోనివ్వకుండా చేసి


పాక్ చెరలో బీఎస్ఎఫ్ జవాన్‌కు వేధింపులు




న్యూఢిల్లీ మే 15 ప్రజా స్వేచ్ఛ
భారతీయ అధికారులకు పాకిస్థాన్ అప్పగించిన బీఎస్ఎఫ్ జవాన్ పాకిస్థాన్ కస్టడీలో 21 రోజులు తీవ్ర వేధింపులకు గురైనట్లు వెలుగులోకి వచ్చింది. ఏప్రిల్ 23న పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో గల అంతర్జాతీయ సరిహద్దు వద్ద పొరపాటున సరిహద్దులను దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశించిన బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణం కుమార్ షాను పాక్ రేంజర్లు అరెస్టు చేశారు.షా కళ్లకు గంతలు కట్టి బందీగా ఉంచుకున్న పాకిస్థాన్ అధికారులు ఆయనను నిద్రపోనివ్వకుండా తీవ్ర పదజాలంతో దూషించినట్లు తెలిసింది. పళ్లు తోముకోవడానికి కూడా షాను అనుమతించ లేదు. సరిహద్దుల వెంబడి బీఎస్ఎఫ్ స్థావరాల వివరాలు చెప్పాలంటూ ఆయనను పాక్ అధికారులు ప్రశ్నించారని అధికార వర్గాలు తెలిపాయి. పాక్‌లో మూడు గుర్తుతెలియని ప్రదేశాలకు షాను తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.


# పాక్‌లో అణు రేడియేషన్ లీక్ కాలేదు

అంతర్జాతీయ అణుశక్తి సంస్థ



న్యూఢిల్లీ, మే 15 ప్రజా స్వేచ్ఛ
భారత్ సైన్యం దాడుల అనంతరం పాకిస్థాన్‌లోని ఏ అణుకేంద్రం నుంచి కూడా రేడియేషన్ లీక్ కాలేదని గ్లోబల్ న్యూక్లియర్ వాచ్‌డాగ్‌గా వ్యవహరించే అంతర్జాతీయ అణుశక్తి సంస్థ(ఐఏఈఏ) గురువారం వెల్లడించింది. భారత బలగాలు పాక్‌లోని అణు స్థావరాలపై దాడి చేశాయని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఐఏఈఏ స్పందించింది.ఈ సంస్థ ప్రతినిధి మాట్లాడు తూ పాకిస్థాన్‌లో ఎలాంటి అణు రేడియేషన్ లీకులు లేవని తెలిపారు. అంతకుముందు భారత వైమానిక దళ డీజీఏవో, ఎయిర్ మార్షల్ ఏకే భారతి 12న నిర్వహించిన మీడియా సమావేశంలో కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించారు. పాకిస్థాన్ అణు నిల్వలు ఉన్న కిరానా హిల్స్‌పై దాడి వదంతులను ఖండించారు.

# మస్క్ స్టార్‌లింక్‌కు పోటీగా అమెజాన్ 'ప్రాజెక్ట్ కైపర్'



న్యూఢిల్లీ మే 15 ప్రజా స్వేచ్ఛ
అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సారథ్యంలోని 'ప్రాజెక్ట్ కైపర్' భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నది. ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ ఇప్పటికే భారత ప్రభుత్వం నుంచి అనుమతి పొందగా, ప్రాజెక్ట్ కైపర్ ఇటీవలే భారత టెలి కమ్యూనికేషన్ విభాగానికి దరఖాస్తు చేసుకుంది.దీంతో ఉపగ్రహ ఇంటర్నెట్ రంగంలో పోటీ పెరగనుంది. భారత్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత వేగంగా ఇంటర్నెట్‌ను అందించడం, ఇంటర్నెట్ లేని ప్రాంతాలకు కూడా డిజిటల్ కనెక్టివిటీని అందించడమే 'ప్రాజెక్ట్ కైపర్' లక్ష్యం.

# బెంగాల్‌లో 'తీస్తా ప్రహార్' సైనిక విన్యాసాల ప్రదర్శన



కల్‌కతా, మే 15 ప్రజా స్వేచ్ఛ
పశ్చిమ బెంగాల్‌లోని తీస్తా ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో భారత్ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. 'తీస్తా ప్రహార్' పేరుతో నిర్వహించిన ఈ విన్యాసంలో నదీ తీర ప్రాంతంలో యుద్ధం సంభవిస్తే ఎలా ఎదుర్కోవాలి, శత్రువు వ్యూహాలను ఎలా భగ్నం చేయాలన్న దానిపై కసరత్తు చేసింది. సైనికుల సమన్వయం, ఆయుధ సరఫరా తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరీక్షించింది.ఇటీవల భారత సైన్యంలోకి చేరిన అత్యాధునిక సాంకేతిక వ్యవస్థ, ఆయుధాలు ఎలా వినియోగించాలి, తద్వారా ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎలా అధిగమించాలో ఇందులో ప్రదర్శించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ సమర్థంగా, వేగంగా ఎలా ప్రతిస్పందించాలో, లక్ష్యాలను ఛేదించాలో రిహార్సల్స్ చేశారు. దీనికి సంబంధించి భారత ఆర్మీ ఒక వీడియోను విడుదల చేసింది.

# చైనా వైమానిక రక్షణ వ్యవస్థను.. జామ్ చేసిన భారత వాయుసేన




న్యూఢిల్లీ మే 15ప్రజా స్వేచ్ఛ
పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భారత రక్షణ దళం మరో ఘనత సాధించింది. సరిహద్దులో, నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ ఏర్పాటు చేసిన చైనా వైమానిక రక్షణ వ్యవస్థలను భారత వైమానిక దళం విజయవంతంగా స్తంభింపజేసింది. దీంతో కేవలం 23 నిమిషాల్లోనే పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) లోని 9 ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని బుధవారం తెలిపింది.కాగా, ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు ఎలా విజయవంతమయ్యాయో అన్నది భారత్ వివరించింది. పాకిస్థాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు వాటిని గుర్తించడంలో ఎందుకు ఘోరంగా విఫలమయ్యాయో అన్నది విశ్లేషించింది. చైనా తయారీ రక్షణ పరికరాలను భారత వాయుసేన సమర్థవంతంగా జామ్ చేసిందని తెలిపింది. 'పాకిస్థాన్‌లో ఏర్పాటు చేసిన చైనా వైమానిక రక్షణ వ్యవస్థలను భారత వైమానిక దళం జామ్ చేసింది. కేవలం 23 నిమిషాల్లోనే మిషన్‌ను పూర్తి చేసింది. భారత్ సాంకేతిక ఆధిపత్యానికి ఇది నిదర్శనం' అని పేర్కొంది. మరోవైపు భారత సాయుధ దళాలు ఉపయోగించిన వంద శాతం 'మేడ్ ఇన్ ఇండియా' వైమానిక రక్షణ వ్యవస్థ అసాధారణంగా పనిచేసిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. చైనా తయారీ పీఎల్-15 క్షిపణులు, టర్కీకి చెందిన 'యిహా' యూఏవీలు, డ్రోన్లు, పాకిస్థాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి రాకెట్లు, క్వాడ్‌కాప్టర్లు, వాణిజ్య డ్రోన్‌లను భారత వైమానిక రక్షణ వ్యవస్థలు ఎలా అడ్డగించి ధ్వంసం చేశాయో అన్నది భారత్ వివరించింది. దీంతో భారత సైనిక స్థావరాలకు ఎలాంటి నష్టం జరుగకుండా నివారించినట్లు వెల్లడించింది

# ఎన్‌ఎల్‌యూ ప్రొఫెసర్‌గా జస్టిస్ చంద్రచూడ్




న్యూఢిల్లీ మే 15 ప్రజా స్వేచ్ఛ
ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌యూ) ప్రొఫెసర్‌గా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ గురువారం నియమితులయ్యారు. భారతీయ న్యాయ విద్యలోఇదో వినూత్న అధ్యాయమని ఎన్‌ఎల్‌యూ ఈ సందర్భంగా ప్రకటించింది.జస్టిస్ చంద్రచూడ్ నియామకంతో తమ యూనివర్సిటీ విద్యా విధానం సుసంపన్నం కాగలదని ఎన్‌ఎల్‌యూ వైస్ చాన్సలర్ జీఎస్ బాజ్‌పాయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని

# డ్రైవర్‌లెస్ కార్లదే భవిష్యత్తు!

-2035 నాటికి రోడ్లపై వాటిదే ఆధిపత్యం
-టెస్లా ఏఐ సాఫ్ట్‌వేర్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ ఎల్లుస్వామి

న్యూఢిల్లీ మే 15 ప్రజా స్వేచ్ఛ
భవిష్యత్తు అంతా డ్రైవర్‌లెస్ కార్లదేనని టెస్లా ఏఐ సాఫ్ట్‌వేర్ వైస్ ప్రెసిడెంట్ అశోక్‌ఎల్లుస్వామి వెల్లడించారు. తాజాగా ఆయన ఓ యూట్యూబ్ చానల్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. భారత సంతతికి చెందిన ఆయన విద్యుత్తు కార్ల తయారీ, ఎలాన్ మస్క్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. 2035 నాటికి రోడ్లపై డ్రైవర్‌లెస్ కార్లదే ఆధిపత్యమని పేర్కొన్నారు.క నడిపే కారు కావాలంటే పాతవే



వాడాల్సి ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. అమెరికాలోని అన్ని నగరాల్లో ఇకపై డ్రైవర్‌లెస్ కార్లను అందుబాటులోకి తేవాలని ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఇవి ఏఐ ఆధారితంగా పనిచేస్తాయని వెల్లడించారు. ఇక టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పనితీరుపై స్పందిస్తూ రిస్క్ తీసుకోవడానికి ఆయన ఎన్నడూ వెనుకడుగు వేయరని తెలిపారు. వారానికి 80-90 గంటలు ఆయన పనిలోనే ఉంటారని పేర్కొన్నారు. ఆయన పనితీరే సంస్థ ఉన్నతికి కారణమని పునరుద్ఘాటించారు. ఇక టెస్లా ఆటో పైలెట్ బృందంలో మొదటగా చేరిన వ్యక్తిగా అశోక్ ఎల్లుస్వామి నిలిచారు. కృత్రిమమేధతో టెస్లా సాధించిన విజయంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

# ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో కశ్మీర్‌పై చర్చించాల్సిన ఒకే ఒక అంశం ఉందన్నారు. అది పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడం. దీని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు. కశ్మీర్ సమస్యపై ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మూడో దేశం జోక్యం అవసరం లేదని, ఇది భారత్–పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక అంశమని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు కేంద్రమంత్రి చెప్పారు. పాకిస్థాన్ సైన్యాన్ని కాకుండా,ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని ముందే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, పాకిస్థాన్ ఈ సలహాను పట్టించుకోలేదన్నారు. భారతదేశంపై చేసిన దాడికి మా సైన్యం గట్టి ప్రతీకారం తీర్చుకుందన్నారు. శాటిలైట్ చిత్రాలు ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు జరిగిన భారీ నష్టాన్ని, భారతదేశానికి అతి తక్కువ నష్టాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని జైశంకర్ గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తీవ్రవాద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థను నిషేధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ డిమాండ్ చేసింది. ఈ సంస్థకు వ్యతిరేకంగా ఆధారాలను సమర్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. జైశంకర్ ఈ విషయంపై మాట్లాడుతూ పహల్గామ్ దాడిలో దోషులకు కఠిన శిక్ష విధించాలని ఐక్యరాజ్య సమితి సభ్యులు స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్‌కు అంతర్జాతీయ మద్దతు లభిస్తోందన్నారు. భారత్ దాడి తర్వాత పాకిస్థాన్ కూడా చైనా డ్రోన్‌లను ఉపయోగించినట్లు– జైశంకర్ వ్యాఖ్యానించారు. ప్రపంచం ఈ దాడిని చూసిందని అన్నారు.

# సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

(మొదటి తరువాయి)

వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు.అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదలయ్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోంది. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాళ్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు– సరస్వతీ నది పుష్కరాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు.

# అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

(మొదటి తరువాయి)

భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ–విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు– కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ– ప్రాంగణంలో ఏర్పాటు– చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ–గేటు– బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

# పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

(మొదటి తరువాయి)

డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన దాడిలో.. కిరానా హిల్స్ సమీపంలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారతీయ వైమానిక దళాలు దాడి చేశాయి. అయితే ఆ ఎయిర్‌బేస్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను పాకిస్థాన్ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. దాడి జరగడం వల్ల ఆ న్యూక్లియర్ వార్‌హెడ్స్ నుంచి అణుధార్మికత రిలీజ్ అవుతున్నట్లు– ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీనగర్ పర్యటనలో రక్షణ మంత్రి తన ప్రసంగంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు. పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజల్లో పాకిస్థాన్, ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం అయ్యిందని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని, శత్రువులను నాశనం చేసిన శక్తి ఇక్కడ ఉందని, పాకిస్థానీ చౌకీలు, బంకర్లను ధ్వంసం చేసిన తీరుతో శత్రుదేశం షాక్‌కు గురైందన్నారు. కిష్టమైన పరిస్థితుల్లో ఇక్కడ మీతో ఉండడం గర్వంగా భావిస్తున్నానని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మీరు చేసిన పని పట్ల దేశం గర్వంగా ఉందన్నారు. రక్షణ మంత్రి కన్నా ముందు తాను దేశ పౌరుడినని, ఓ మంత్రిగానే కాకుండా, ఓ పౌరుడిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు రాజ్‌నాథ్ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న రాజ్‌నాథ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. –టె–్రరరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నట్లు– పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఇక ఈ పర్యటనలో భాగంగా పాకిస్థాన్ షెల్లింగ్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఇక మన దళాల సంసిద్ధతను ఆయన పర్యవేక్షించనున్నారు. దీనిలోభాగంగా చినార్ కోర్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించి.. ఆర్మీ, వాయుసేన సిబ్బందితో మాట్లాడనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ మంత్రి జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అంతకుముందు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కూడా జమ్మూకశ్మీర్‌లోనే పర్యటించారు.

# కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరించండి

(మొదటి తరువాయి)

గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు– తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ– హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు–, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ–సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే.

## తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలి

(మొదటి తరువాయి)

ఆడపడుచులతో కడిగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి.. వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టేలా వ్యవహారిం చడాన్ని తప్పుబట్టారు. మహిళా సాధికారతకు, మహిళల ధైర్యసాహసాలకు ప్రతీక అయిన రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై, సమక్క సారక్క పోరు గడ్డపై చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్ట కరమని పేర్కొన్నారు. భారతీయు లను విదేశీయుల ముందు మోకరిల్లేలా చేయడమే కాంగ్రెస్ చరిత్ర అని విమర్శించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటుగా రేవంత్ రెడ్డి.. భారతీయ, తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

## ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?

(మొదటి తరువాయి)

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి? ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించు కునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా? అంటూ ప్రశ్నలు సంధించారు.

## సున్నా టారిఫ్‌లకు భారత్ అంగీకారం

(మొదటి తరువాయి)

దిగుమతి చేసేకొనే చాలా రకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని చెప్పారు. దీనికి సంబంధించి అమెరికాకు భారత్ ఓ ఒప్పంద ప్రతిపాదన ఆఫర్ చేసిందన్నారు. అది జీరో సుంకాలకు సంబంధించిందని ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు భారత్‌లో ఆపిల్ కంపెనీ కార్యకలాపాల విస్తరణపై కూడా ట్రంప్ అక్కసును వ్యక్తం చేశారు. ఇండియాలో ఐఫోన్ల తయారీ సామర్థ్యాన్ని పెంచకూడదని ఆ కంపెనీ సీఈఓ టిమ్ కుక్‌ను ఆదేశించారు. మరోవైపు తాను చెబితేనే భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగిందని ట్రంప్ పునరుద్ఘాటించారు. కాల్పులు నిలిపివేయకుంటే రెండు దేశాలతో వాణిజ్యాన్ని నిలిపివేస్తామని హెచ్చరించామన్నారు. దీంతో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని చెప్పారు.

**సంక్లిష్ట చర్చలు : జైశంకర్**

ట్రంప్ తాజా ప్రకటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయ న్నారు. అవి సంక్లిష్ట చర్చలన్నారు. ప్రతి అంశంపై నిర్ణయం తీసుకునేవరకు అవి కొనసాగుతూనే ఉంటాయని పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్రయోజనకరం గా ఉండాలన్నారు. అది జరిగేవరకు దాని గురించి ప్రకటన చేయడం తొందరపాటే అవుతుందని జైశంకర్ అన్నారు. అయితే.. ట్రంప్ జీరో టారిఫ్ వ్యాఖ్యలను మాత్రం ఆయన ఖండించకపోవడం గమనార్హం

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

(మొదటి తరువాయి)

ఉదయం భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్‌కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతం చేశాయి. కాగా జమ్మూకశ్మీర్‌లో గడిచిన 48 గంటల్లో ఇది రెండో ఎన్‌కౌంటర్. జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న అనుమానంతో భద్రతాబలగాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. అటవీప్రాంతాల్లో అణువణువు జల్లెడపడుతున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. పహల్గాం నిందితులు, ఉగ్రవాదులను భద్రతాబలగాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఆ వేటలో భాగంగానే ఎన్‌కౌంటర్లు జరుగు తున్నాయి. కొన్ని కొత్త ప్రదేశాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు– గుర్తించిన భద్రతా బలగాలు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. పాకిస్థాన్ నుంచి వచ్చిన చొరబాటు– ఉగ్రవాదులను మట్టుబెడుతున్నాయి. గురువారం ఉదయం టెర్రరిస్టుల కోసం గాలించగా నాదర్ , ట్రాల్ ప్రాంతాల్లో తారసపడ్డారు. భద్రతా బలగాలను చూసిన వెంటనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. వెంటనే భద్రతాబలగాలు కూడా ప్రతిగా కాల్పులు జరుపుతున్నాయి. అయితే ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మరణించినట్లు– సమాచారం. మరో ముగ్గురు నలుగురు ఉగ్రవాదులు ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయి. అవంతిపొరాలో ఎదురుకాల్పులపై కేంద్ర హోంశాఖ, రక్షణ శాఖ ఆరా తీసింది.

## కర్ణాటక తరహాలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానం

(మొదటి తరువాయి)

వారికి తెలంగాణ సర్వే అకాడమీలో శిక్షణ ఇస్తామని తెలిపారు. కర్ణాటకలో అమలవుతున్న లైసెన్స్‌డ్ సర్వే విధానంపై ఇటీవల ఆ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక ఇవ్వడం జరిగిందనీ, దాని ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 1999 ల్యాండ్ రెవెన్యూ చట్టంలో చేసిన సవరణలతో లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానం కర్నాటకలో 2005 నుంచి అమలుల్లోకి వచ్చిందని తెలిపారు.ఈ విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్‌కు ముందు మ్యూటేషన్ స్కెచ్ తయారు చేయబడుతుందనీ, ప్రీ–రిజిస్ట్రేషన్ స్కెచ్‌తో కొనుగోలు చేయబోయే భూమి విస్తీర్ణం, టైటిల్ వంటి స్పష్టమైన సరిహద్దు వివరాలుంటాయని అధికారులు ఈ సందర్భంగా మంత్రికి

## సంపాదకీయం

# శాంతి మంత్రాలకు చింతకాయలు రాలవు!

భారత్‌తో యుద్ధం గెలిచామని తమ సొంత ప్రజలను నమ్మించేందుకు పాక్ చేయని ప్రయత్నం లేదు. చివరకు విజయోత్సవాలను కూడా నిర్వహించుకుంది. ట్రంప్ కూడా తనవల్లనే యుద్ధం ఆగిందని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచార కండూతి ఇద్దరిలోనూ కనిపిస్తోంది. అయితే ఇందులో ఏది నిజమో భారత్‌ను చూస్తే తెలుస్తుంది. పాక్ ఎందుకు కాళ్లబేరానికి వచ్చిందో చెప్పాలి. ప్రపంచాన్ని బెదిరించి పబ్బం గడుపు కునే దుస్థితిలో ట్రంప్ ఉన్నారు. అడుక్కుతినే దుస్థితిలో పాక్ ఉంది. పాక్ ముందు నుంచి నిజాయితీ ఉన్ దేశంగా పేరు సంపాదించుకోలేదు. యుద్ధాన్ని తానే ఆపానని ఓ వైపు డొనాల్డ్ ట్రంప్ ప్రచారం చేసుకుం టుంటే...మరో వైపు పాకిస్తాన్ తామే యుద్ధంలో గెలిచామని ప్రచారం చేసుకుంటోంది. డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్‌లు చేసుకుంటున్న ప్రచారంపై అమెరికాతో సహ ప్రపంచ దేశాలు నివ్వెరపోయి చూస్తున్నాయి. భారత్ దెబ్బకు దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయిన పాక్..నిజాయితీగా బతకాలన్న ఆలోచన చేయడం లేదు. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం కాల్పులు మొదలైన మూడు రోజులకే ముగిసిన సంగతి తెలిసిందే. ఎందుకు ముగిసాయన్నది పాక్‌కు బాగా తెలుసు. భారత్ కొట్టిన దెబ్బకు పాక్ కూసాలు కదిలిపోయాయి. మిస్సైల్స్, డ్రోన్ల దాడి కారణంగా భారీ ఆస్తినష్టం సంభవించింది. ఒకరకంగా పాక్‌పై కోలుకోలేని దెబ్బ పడింది. యుద్ధం ఇలాగే కొనసాగితే దేశం సర్వ నాశనం అవుతుందని పాక్ భావించింది. వెంటనే కాళ్ల బేరానికి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాయంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో కాల్పుల కొనసాగింపు ఆగిపోయింది. అయితే భారత్ మాత్రం ఆపరేషన్ సింధూర్ నిలిచి పోయిందని, ఎప్ఉడైనా కొనసాగుతుందని గట్టిగా హెచ్చరించింది. మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం తరవాత దేశంతో పాటు, ప్రపంచానికి కూడా భారత్ సత్తా ఏమిటో మరోమారు తెలిసిపోయింది. ఇండియా దెబ్బకు తోకముడిచిన కుక్కలా పాకిస్తాన్ బిక్కచచ్చిపోయింది. దాడులు, కాల్పుల విరమణ కోసం పరుగులు తీసింది. యుద్ధంలో పాకిస్తాన్ దారుణంగా దెబ్బతింది. ఇండియా డిప్లమేటిక్‌గా.. మిలటరీ పరంగా విజయం సాధించింది. ఇండియా ఎందుకు విజయం సాధించిందనే దానికి పటిష్టమైన నాయకత్వం, మిటిటరీ ఆధునీకరణ అని చెప్పక తప్పదు. గత కొన్ని వేల సంవత్సరాలుగా పరాయి పాలనలో మగ్గిన భారత్ స్వయం సమృద్ధి సాధించి, సైనికంగా బలోపేతం అయ్యింది. ఎదుటి వారు దాడిచేస్తే దెబ్బ కొట్టాల్సిందేనన్న లక్ష్యంతో పనిచేస్తోంది. చెంపకుచెంప కాదు...కాల్లు విరగ్గొడతామన్న ధైర్యాన్ని చూపిస్తోంది. ఈ విషయం పాకిస్తాన్‌కే బాగా తెలుసు. వరుసగా ఉగ్రదాడులతో భారత్‌ను దెబ్బకొట్టాలని చూసిన పాక్ ఇప్పుడు దెబ్బతింది. ఇక జీవితంలో మరువలేని అనుభవాన్ని సంపాదించింది. ఇకనుంచి ఉగ్రదాడులకు దాడులతోనే భారత్ సమాధానం చెబుతుందన్న విషయం ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇకపోతే ఇప్పుడు అందరి చూపు.. పాకిస్తాన్ టెర్రరిస్టులను పెంచి పోషిస్తున్న విషయం వైపే ఉంది. టెర్రరిస్టులు చనిపోయినపుడు ఆర్మీ అధికారులు యూనిఫామ్‌లో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంటే దానర్థం.. అక్కడి టెర్రరిస్టులకు.. ఆర్మీ వాళ్లకు తేడా లేదని. పాక్ చరిత్ర గురించి బాగా తెలిసిన వారు..ఈ రెంటికీ విడదీయరాని సంబంధం ఉందని గుర్తించారు. ఇండియాతో యుద్ధం చేసి ఓడిపోయిన ప్రతీసారి తామే గెలిచామని పాకిస్తాన్ జబ్బలు చరుచుకుంటోంది. అందుకే ఉగ్రవాదులకు ఊతమిచ్చే చర్యలను పక్కన పెట్టి పాకిస్తాన్ తన సొంత ఇంటిని శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక బంగ్లా యుద్ధంనాటి 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ సమర్థంగా తిప్పి కొట్టాం. అలాగే ప్రతిదాడితో దాని పక్కటెముకలను విరగొట్టాం. మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి దేశాలు నిలవగా... మన దేశానికి సమైక్య రష్యా మాత్రమే అండగా ఉండింది. ఇప్పుడు వాతావరణం మారింది. భారత్ శాస్త్ర సాంకేతికరంగంలో దూసుకు పోతోంది. భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. చైనాకు సామంత దేశంగా ఉండటానికి భారత్ ఎప్పటికీ అంగీకరించదు. ఈ కారణంగా చైనా వ్యూహాత్మకం గా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. దాయాది దేశానికి వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది. మొన్నటికి మొన్న కూడా సైనికి సాయం చేసి భంగపడింది. అందుకే అరుణాల్ విషయంలో పేచీలు పటెట్ఇ కెలక్కుంటోంది. ఇక అమెరికా కూడా చైనా ఎదుగుదలను నిరోధించే క్రమంలో దానితో సై అంటోంది. భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా ఉగ్రవాదంపై తమది రాజీ లేని పోరు అంటూనే అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తోంది. ఈ నేపథ్యంలో సైనికపరంగా అత్యంత శక్తిమంతంగా ఉన్న రష్యా మాత్రమే ఎప్పటికైనా మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా..డే వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది. యుద్ధాలను భరించే స్థితిలో ప్రపంచ దేశాలు ఇప్పుడు లేవు. ఐదు దశాబ్దాల క్రితం పరిస్థితులు వేరు. అప్పుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా లేవు. 1971 యుద్ధ సమయంలో అంతర్జాతీయ పరిణామాలు మన దేశ ప్రజలపై ప్రభావం చూపలేదు. ఇప్పుడు మన దేశం నుంచి ఎగుమతులు, దిగుమ తులు కూడా పెరిగాయి. ఇప్పుడంతా అభివృద్ధి, అర్థిక వృద్ధిపైనే అన్ని దేశాలు దృష్టి సారిస్తున్నాయి. పాక్ ఇందుకు భిన్నంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. ఇలా ఎంతకాలం చేసినా అది మనుగడ సాగించదని గుర్తిస్తే మంచింది. అలా అని పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పకుండా ఉండలేం. మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్ర మూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పుతోంది. తృతీయ ఆర్థిక శక్తిగా ఎదగాలను కుంటున్న భారత్‌కు ఈ యుద్ధం ప్రతిబంధకమే అవుతుంది. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోలేని స్థితి. కశ్మీర్ అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యాటకులను వారి భార్యల కళ్లెదుటే కాల్చి చంపిన ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా మన దేశాన్ని పాకిస్థానే యుద్ధ రంగంలోకి లాగింది. పాముకు పాలు పోసి పెంచితే అది ఏదో ఒకరోజు మనల్నే కాటేస్తుంది.

# ట్రోలర్లపై చర్యలేవి?






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రితో పాటు ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఆన్‌లైన్ దాడులు మన దేశ డిజిటల్ వాతావరణంలో పెరుగుతున్న ప్రమాదకర ధోరణికి నిదర్శనం. స్వాతి చతుర్వేది తన పుస్తకం 'ఐ యామ్ ఏ ట్రోల్' (నేనొక అంతర్జాల పోకిరిని)లో "భారతదేశంలో సోషల్ మీడియా మితవాద ట్రోలర్స్‌తో నిండిపోయింది. వారు ఆన్‌లైన్‌లో మత విద్వేషాన్ని రెచ్చగొడతారు, జర్నలిస్టులను, ప్రతిపక్ష రాజకీయ నాయకులను దుర్భాషలాడతారు, లైంగికంగా వేధిస్తారు.' అని పేర్కొన్నారు. ఈ విషపూరిత సంస్కృతి గతంలో ప్రముఖులను మాత్రమే లక్ష్యంగా చేసుకునేది. ఇప్పుడు వారి కుటుంబ సభ్యులను, అలాగే జాతీయ విషాద ఘటనల్లో బాధితుల కుటుంబాలను కూడా వదిలిపెట్టకపోవడం గమనార్హం. విదేశాంగ కార్యదర్శిగా ఉన్న విక్రమ్ మిస్రి పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్, పాక్‌ల మధ్య కాల్పుల పర్వం ప్రారంభమైనప్పటి నుండి జరిగిన మీడియా సమావేశాల్లో మరో ఇద్దరు సైనికాధికారులతో కలిసి భారత ప్రభుత్వ వాణిని వినిపించేవారు. ఈ క్రమంలో భాగంగానే కాల్పుల విరమణ గురించి ప్రకటనను భారత ప్రభుత్వం తరపున ఆయన చేశారు. దీంతో ట్రోలర్స్ ఆయన్ను, ఆయన కుమార్తెను లక్ష్యంగా చేసుకున్నారు. రాయలేని భాషల్లో సోషల్ మీడియాలో దూషించారు. మిస్రి కుమార్తె వ్యక్తిగత వివరాలు బయటపెట్టడంతోపాటు, ఆమె దేశభక్తిని ప్రశ్నించారు. ఈ దాడితో వారు తమ సోషల్ మీడియా ఖాతాలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ వేధింపులు అధికారుల కుటుంబాలకూ పరిమితం కాదు. ఉగ్రవాద దాడుల బాధిత కుటుంబాలు, ఇతర బాధితుల కుటుంబాలు కూడా ట్రోలింగ్, వేధింపులు, బెదిరింపులకు గురయ్యాయి. పహల్గాం ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన లెఫ్టినెంట్ వినరు నర్వాల్ భార్య హిమాంషి నర్వాల్ కూడా ట్రోల్స్ బారిన పడ్డారు. ఈ సంఘటనలో కాశ్మీరీలను, ముస్లింలను లక్ష్యంగా చేసుకోవద్దని, దాడిచేసిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరడమే ఆమె చేసిన నేరం! ఉగ్రవాదుల కాల్పుల్లో తండ్రిని కోల్పోయిన ఒక యువతి కాశ్మీర్‌లో తనకు ఇద్దరు సోదరులు లభించారంటూ చేసిన వ్యాఖ్యలు కూడా ట్రోలింగ్‌కు గురయ్యాయి. సమాజం నుండి మద్దతు, సానుభూతి లభించాల్సిన సమయంలో వీరంతా నిందలకు, వేధింపులకు గురికావడం బాధాకరం. గాయకుడు సోనూ నిగమ్, బాలీవుడ్ నటుటు భూమి పెడ్నేకర్, ఆలియా భట్ తదితరులు కూడా తదితరులు కూడా ఇటీవల ట్రోలింగ్ బారిన పడ్డారు. అధికార పార్టీకి చెందిన మంత్రులపైనో, నాయకులపైనో సోషల్ మీడియాలో విమర్శలు పెట్టీ పెట్టగానే రకకరాల కేసులతో చెలరేగిపోయే ప్రభుత్వ యంత్రాంగం ఈ అన్ని సందర్భాల్లోనూ మౌనం వహించడం, నామమాత్రంగా కూడా స్పందించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. విదేశాంగశాఖ కార్యదర్శి మిస్రీ కుమార్తె గతంలో రోహింగ్యా శరణార్థుల కోసం పనిచేయడమే మితవాద ట్రోలర్స్ ఆగ్రహానికి కారణమని చెబుతున్నారు. ఈ కారణంగానే అత్యున్నత స్థాయి అధికారైనప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం కూడా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తోందన్న వార్తలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. అత్యున్నత స్థాయి వ్యక్తులకే ఈ పరిస్థితి తప్పనప్పుడు సామాన్యుల సంగతేమిటన్న ప్రశ్నకు జవాబు లభించడం కష్టం. భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 2024లో ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 66,854 సైబర్ వేధింపుల కేసులు నమోదయ్యాయి. ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక కేసు నమోదైనట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా ఈ తరహా కేసులు భారీగా పెరిగే అవకాశముందని అంచనా 'ట్రోలర్స్ యాదృచ్ఛిక వ్యక్తులు కారు. వీరిలో చాలామంది వ్యవస్థీకత డిజిటల్ ఆర్మీలో భాగంగా ఉంటారు.

# సీజేఐ కుర్చీ స్వల్ప కాలమే

- ఎవరు వచ్చినా పదవిలో కొద్ది నెలల పాటే..
- కొత్త చీఫ్ గవారు పదవీకాలం ఏడు నెలలే..!
- తాజా మాజీ సీజేఐ సంజీవ్ ఖన్నాది ఆరు నెలలు; అత్యధికంగా ఏండేండ్ల పాటు సేవలందించిన జస్టిస్ వై.వి చంద్రచూడ్
- అత్యల్పంగా 17 రోజులే పదవిలో జస్టిస్ కె.ఎన్ సింగ్


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**న్యూఢిల్లీ మే 15ప్రజా స్వేచ్ఛ**

భారత న్యాయవ్యవస్థలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పదవి చాలా కీలకమైనది. ఇటీవల ఈ పదవిని చేపడుతున్న పలువురు న్యాయ మూర్తులు కొన్ని నెలలు మాత్రమే సర్వీసులో ఉండి.. ఆ తర్వాత రిటైర్ అయిపోతున్నారు. దీంతో వారు ఎక్కువ కాలం సీజేఐలుగా ఉండటం కుదరటం లేదు. జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవారు.. బుధవారం భారత 52 సీజేఐగా బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ పదవి చేపట్టిన రెండో దళిత, మొదటి బౌద్ధ మత వ్యక్తిగా గవారు పేరు సంపాదించారు. అయితే, ఆయన ఈ పదవిలో ఏడు నెలలు మాత్రమే ఉండనున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 23న గవారు సీజేఐగా పదవీ విరమణ పొందనున్నారు.

తాజా మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పరిస్థితీ ఇందుకు భిన్నమేమీ కాదు. ఈయన కేవలం ఆరు నెలలు ఆ పదవిలో ఉన్నారు. సంజీవ్ ఖన్నాతో పోలిస్తే.. గవారు ఒకనెల ఎక్కువ సీజేఐ పదవిలో కొనసాగనున్నారు. సంజీవ్ ఖన్నాకు ముందు సీజేఐగా ఉన్న డి.వై చంద్రచూడ్ విషయంలో మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నది. సంజీవ్ ఖన్నా, గవారులు స్వల్ప కాలం కొన్ని నెలలు మాత్రమే సీజేఐలుగా ఉండే అవకాశం దక్కితే.. డి.వై చంద్రచూడ్ మాత్రం రెండేండ్లు పదవిలో ఉన్నారు. గత ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎక్కువ కాలం పదవిలో ఉన్న సీజేఐలలో డి.వై చంద్రచూడ్ పదవీ కాలం ఒకటి కావటం గమనార్హం.

**సగటు పదవీకాలం 18 నెలలే..!**

గత కొన్నేండ్లుగా సీజేఐల పదవీ కాలం చాలా తక్కువగా ఉంటున్నది. ఏప్రిల్, 2014 నుంచి ఆగస్టు, 2022 మధ్య చూసుకుంటే.. సీజేఐ సగటు పదవీకాలం దాదాపు తొమ్మిది నెల లుగా ఉన్నది. ఇక అంతకముందు దశాబ్దాలలోనూ సీజేఐల సగటు పదవీకాలం అంత ఎక్కువగా ఏమీ లేకపోయినా.. ఏడాదికి మించే ఉన్నది. 1950 నుంచి 2018 మధ్య ఉన్న డేటా ప్రకారం.. భారత ప్రధాన న్యాయ మూర్తుల పదవీ కాలం దాదాపు 18 నెలలుగా ఉన్నది. దీని అర్థం తక్కువ కాలం ఎక్కువ మంది సీజేఐలు పని చేశారు. ఉదాహరణకు, 49వ సీజేఐగా బాధ్యతలు స్వీకరిం చిన జస్టిస్ యుయు లలిత్.. మూడు నెలల కంటే తక్కువే ఆ పదవిలో కొనసాగారు. 22వ సీజేఐ జస్టిస్ కె.ఎన్ సింగ్ 17 రోజులు మాత్రమే పదవిలో ఉన్నారు. నవంబర్, 25, 1991లో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకున్న ఆయన.. అదే ఏడాది డిసెంబర్ 12న రిటైర్ అయ్యారు.

**'పదవీ విరమణ వయస్సు పెంపును పరిశీలించాలి'**

1950 నుంచి పలువురు సీజేఐలు రెండేండ్ల కంటే తక్కువ కాలం మాత్రమే పని చేశారు. భారత రాజ్యాంగంలో పొందుపర్చిన నిబంధనల ప్రకారం ఇలా జరుగుతున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు 65 ఏండ్ల వయసులో పదవీ విరమణ చేయాలి. నిబంధనల ప్రకారం.. న్యాయమూర్తుల్లోని అత్యంత సీనియర్ న్యాయమూర్తిని సీజేఐగా నియమిస్తారు. కాబట్టి, ఎక్కువ సందర్భాలలో సీజేఐగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ న్యాయమూర్తి రిటైర్ కావటానికి తక్కువ నెలలు మాత్రమే ఉండటంతో వారు ఎక్కువ కాలం పదవిలో కొనసాగలేని పరిస్థితి ఉంటున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. అయితే, ఇలా తక్కువ కాల వ్యవధిలోనే తరచూ సీజేఐలు మారటం న్యాయవ్యవస్థ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో న్యాయమూర్తుల పదవీ విరమణ వయసును తిరిగి పరిశీలించటం ద్వారా సమస్యకు ఒక పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని చెప్తున్నారు

# రీజినల్ రింగ్ రోడ్ (RRR) విస్తరణ పనుల వేగవంతం చేయాలి

-రీజినల్ రింగ్ రోడ్ కు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లింపులు ప్రామాణికంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

**మే 15ప్రజా స్వేచ్ఛ సంగారెడ్డి ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్ (RRR) విస్తరణ పనుల ప్రగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో భూసేకరణకు సంబంధించిన అంశాలపై గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు భూములు అందించిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి అని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. నష్టపరిహారం చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, ప్రతి రైతుకు న్యాయం జరగాలని అన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో భూసేకరణకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉండాలి. ప్రాజెక్టు ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన అవసరం అన్నారు. సర్వే ప్రక్రియ నుంచి పరిహార చెల్లింపుల వరకు ప్రతీ దశలో అధికారుల బాధ్యత అన్నారు.రైతుల నుండి స్వచ్ఛందంగా భూములు సేకరించేలా అవగాహన కల్పించాలన్నారు. పరిహారం చెల్లింపులు ప్రామాణికంగా ఉండాలన్నారు. భూములను అందించిన రైతులకు న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. రైతుల భూమికి తగినంత నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాస్తవిక మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం నిర్ణయించాలన్నారు అదనపు కలెక్టర్లు, ఆర్‌డీఓలు సమావేశంలో మాట్లాడారు.

# కేంద్రం ఆధీనంలోకి 'ఉపాధి'

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇక పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లిపోనుంది.





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**న్యూఢిల్లీ మే 15ప్రజా స్వేచ్ఛ**

రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణ సైతం ఉండకుండా 'కేంద్రం' అంతా తానై పథకాన్ని నడపనుంది. ఉపాధి హామీ పథకానికి ఏటా కేంద్రం బడ్జెట్‌లో నిధులను కేటాయిస్తోంది. అయితే, నిధుల ఖర్చు, పనుల గుర్తింపు తదితర వాటిని అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకునేది. దీంతో పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకుంటున్నాయనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో అక్రమాలు అరికట్టి పారదర్శకంగా పథకాన్ని అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా 'యుక్తధార్' పేరిట యాప్ తీసుకొ చ్చింది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని 31 మండలాల్లో మండలానికి ఒక పంచాయతీ చొప్పున 31 చోట్ల 'యుక్తధార్' పోర్టల్ ద్వారా ఉపాధి హామీ పనులు చేపడుతున్నారు. యాప్‌పై అవగాహన కల్పించేందుకు ఉపాధి హామీ సిబ్బందికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సదస్సులను నిర్వహిస్తున్నారు.

**సర్వం యాప్ ద్వారానే..**

ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఉపాధి పనుల గుర్తింపు దగ్గర నుంచి పనులకు వచ్చే కూలీల వివరాలు, బిల్లుల చెల్లింపులు తదితరాలన్నీ 'యుక్తధార్' యాప్ ఆధారంగానే జరగనున్నాయి. జియోస్పేషియల్ ప్లానింగ్ పోర్టల్‌కు అనుగుణంగా 'యుక్తధార్' పనిచేస్తుంది. ఈ క్రమంలో ఉపాధి పనులను గుర్తించిన అనంతరం వాటిని జియోట్యాగ్ ద్వారా యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. పనులకు వచ్చే కూలీల వివరాలు సైతం పొందుపరచాలి. జియోట్యాగ్ చేసిన పనుల వద్దే కూలీల ఫొటోలను తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఈ క్రమంలో అవకతవకలకు తావుండదు. కూలీలకు వేతనాలు కూడా త్వరగా విడుదలవుతాయి. కేంద్ర ప్రభుత్వ చర్యలతో గ్రామ పంచాయతీల్లో ప్రణాళికలు సులభతరం కానున్నట్లు డ్వామా అధికారులు చెబుతున్నారు.

-అక్రమాలను అరికట్టేందుకు చర్యలు

-ప్రత్యేకంగా 'యుక్తధార్' యాప్

-పనుల గుర్తింపు, బిల్లుల చెల్లింపులు సైతం యాప్ ద్వారానే..

-31 పంచాయతీల్లో యుక్తధార్ ద్వారా పనులు

పైలట్ ప్రాజెక్టు కింద జిల్లా వ్యాప్తంగా ఉన్న 31 మండలాల్లో మండలానికి ఒక పంచాయతీ చొప్పున 31 గ్రామ పంచాయతీల్లో 'యుక్తధార్' పోర్టల్ ద్వారా ఉపాధి హామీ పనులను చేపడుతున్నాం. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యుక్తధార్ యాప్‌నకు అనుసంధానం చేసింది. పనుల గుర్తింపు దగ్గర నుంచి బిల్లుల చెల్లింపు వరకూ అన్ని వివరాలు ఈ యాప్ ద్వారానే నడవనున్నాయి. వచ్చే నెలలో పూర్తిస్థాయిలో అన్ని పంచాయతీల్లో అమలు చేయనున్నాం.

-సలీంబాషా, డ్వామా పీడీ

కేంద్రం ఆధీనంలోకి 'ఉపాధి'

# అకాల వర్షానికి అన్నదాత ఆగమాగం

-అన్నదాతలను ఆదుకోండి...
భాజపా షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య
-ధాన్యం కొనుగోలు చేయాలని
రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా...
-ధాన్యం కొనుగోలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం
-రైతును పట్టించుకోకపోతే లోకమే లేదు....
అసలు రాజ్యమే లేదు
-రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన
ఎవసం బాగుపడినట్టు చరిత్ర లేదు
-బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య



**షాద్ నగర్, మే 15ప్రజా స్వేచ్ఛ**

మనుషుల దగ్గర ఎన్ని కోట్లు ఉన్నా, బంగారు ఆభరణాలు ఉన్న, మణి మాణిక్యాలు ఉన్న మనిషి బ్రతకడానికి జీవించడానికి, తినడానికి అన్నం అవసరం ఉంటుందని, అలాంటి అన్నాన్ని పండించే రైతుకు అన్యాయం జరుగుతుందని, అకాల వర్షాల పట్ల అన్నదాతకు తీవ్ర నష్టం జరిగిందని, రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్టు చరిత్రలో లేదని బిజెపి షాద్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి అందే బాబయ్య అన్నారు. ఈరోజు షాద్‌నగర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో బీజేపీ పరుఖ్‌నగర్ మండల అధ్యక్షులు పిట్టల సురేష్, పట్టణ అధ్యక్షులు హరిభూషణ్ ఆధ్వర్యంలో, షాద్‌నగర్ బీజేపీ ఇంచార్జ్ అందే బాబయ్య రైతులను పరామర్శించారు. ఇటీవల అకాల వర్షాల కారణంగా రైతుల ధాన్యం తడిసి నష్టపోయిన ఘటనలపై పరిశీలన జరిపారు. మార్కెట్ యార్డులో నష్టపోయిన పంటలను, అక్కడే గడుపుతున్న రైతుల సమస్యలను నేరుగా విని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ, "రైతు ఏడ్చినా రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవసం బాగుపడిన చరిత్ర లేదు. రైతు పెంచిన పంటపై మక్కువ, తండ్రికి కొడుకుపై ఉండే ప్రేమకంటే తక్కువ కాదు" అన్నారు. మార్కెట్ యార్డ్‌లో 8 -10 రోజులుగా వడ్లు పెట్టుకొని పడిగాపులు కాస్తున్నారు ఈరోజు రాత్రి వర్షంలో తడిసి ధాన్యంతో రైతులు విలవిల్లాడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనకుండా నిర్లక్ష్యం చూపుతోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ధాన్యాన్ని తడిచిపోయినా సరే ఒకే ధరతో కొనుగోలు చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అన్నదాతకు న్యాయం జరగకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో గిట్టుబాటు ధరగా క్వింటాలకు ?2300 కేటాయించింది. కానీ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంటను సరిగ్గా కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. రైతుల కష్టాన్ని పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తపరిచింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వి ఉత్తమాటలే అంటూ మాటలు అంటూ ఎండిన వడ్లా %-% నానిన వడ్లా అన్న తేడా లేకుండా ఒక్కటే ధరకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే బీజేపీ రైతులతో కలిసి భారీ స్థాయిలో ఆందోళనకు దిగుతుందని బాబయ్య హెచ్చరించారు. ఈ విషయంపై ప్రస్తుత ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకోవాలని అందే బాబయ్య ఎమ్మెల్యేకు రైతుల తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్చాల మురళి, ప్యాట అశోక్, వంశీకృష్ణ , కుర్మయ్య ప్రశాంత్ , రాము, రిషికేశ్, జమ్ములనరసింహ, అంజి, శివలింగం, కృష్ణ హనుమంత్ శివశంకర్ అజయ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు చేయూత



**హైదరాబాద్,మే 15ప్రజా స్వేచ్ఛ**

పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన విశాల హృదయాన్ని, దయాగుణాన్ని, దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. బతుకుదెరువు కోసం పొట్ట చేతబట్టుకుని ఉన్న ఊరు వదిలి గల్ఫ్ బాట పట్టిన నల్లగొండ జిల్లాకు చెందిన ఒక వ్యక్తి అక్కడ అకాల మృత్యువుకు లోనయ్యారు. అతని మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చే స్థోమత లేక కుటుంబ సభ్యులు ఎంపీ రవిచంద్రను సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మరిన్ని వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన శ్రీరాములు బతుకుదెరువు కోసం సౌదీ అరేబియా వెళ్లారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన రియాద్ లోని ఒక ఆస్పత్రిలో చేరి వైద్య సేవలు పొందుతూనే తుది శ్వాస విడిచారు. విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో శ్రీరాములు మృతదేహాన్ని స్వస్థలానికి తెప్పించడం ఎలాగో, ఎవరిని కలవాలో, అందుకు ఎంత ఖర్చవుతుందో తెలియక, ఆర్థిక స్థోమత లేక దిక్కుతోచని పరిస్థితుల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకుల సాయంతో ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సంప్రదించడం జరిగింది. ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి వారిని ఓదార్చి మనోధైర్యాన్నిస్తూ, అందుకు అవసరమైన అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ తగు ఏర్పాట్లు చేశారు. ఇందుకు గాను ఖర్చైన సుమారు 3 లక్షలు రూపాయలను ఎంపీ రవిచంద్ర భరించారు. దీంతో మృతదేహం విమానంలో హైదరాబాద్ ,ఆ తర్వాత బుధవారం రాత్రి స్వస్థలం వెలిమినేడు చేరింది. శ్రీరాములు కుటుంబ, సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా కళ్లెం ధర్మనీల



**మే 15ప్రజా స్వేచ్ఛ రామన్నపేట ప్రతినిధి**

యాదాద్రి జిల్లా ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ అధ్యక్షురాలుగా సేవలు అందిస్తున్న రామన్నపేట మండల కేంద్రానికి చెందిన కళ్లెం ధర్మనీలను తన సేవలను గుర్తించి ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ కళ్లెం ధర్మనీలను ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. ధర్మనీల మాట్లాడుతూ మహిళల హక్కులు శిశు రక్షణ విషయంలో ఈ చట్టం ను ఉపయోగించి విద్య,ఆరోగ్యం వారికి పక్కాగా అమలు జరిగేలా చూస్తూ అలాగే సమాచార హక్కు చట్టంను అమలుకు ప్రతి ఒక్కరికి అవగాహనా కల్పిస్తూ నావంతు బాధ్యతగా సంస్థ బలోపేతంకై కృషి చేస్తానని అన్నారు. నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించాలి

-మండల విద్యాధికారి గవ్వ జ్యోతి



**మే 15ప్రజా స్వేచ్ఛ రామన్నపేట ప్రతినిధి**

విద్యార్థినీ,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ నైపుణ్యాన్ని సాధించాలని మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో వేసవి శిక్షణ శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో ఔడోర్,ఇండోర్ క్రీడలతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్,చిత్రలేఖనం,కరాటే లాంటి తదితర విభాగాల్లో నిపుణులతో శిక్షణ ఇవ్వనున్నట్లు,ఈనెల 15 నుండి 31 వరకు ఈ శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు జ్యోతి తెలిపారు. ఈ క్రీడా శిబిరంలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించనున్నట్లు ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈ క్రీడా శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు చారి,మజీద్,కరాటే సీనియర్ కోచ్ అప్పం చెన్నకేశవర్, ఇన్స్ట్రక్టర్ తెల్లా ప్రసాద్ పాల్గొన్నారు.

## పొన్నం వేణు మాధవ్ మరణం న్యాయవాదులకు తీరని లోటు

-మామిడి వెంకటరెడ్డి ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మే 15ప్రజా స్వేచ్ఛ రామన్నపేట ప్రతినిధి**

విధి నిర్వహణలో గుండెపోటుతో భువనగిరి కోర్టు ఆవరణలో మరణించిన సీనియర్ న్యాయవాది పొన్నం వేణుమాధవ్ మరణం న్యాయవాదులకు తీరని లోటు అని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేశారు వేణుమాధవ్ భువనగిరి జిల్లా కేంద్రంలో ఉంటూ న్యాయ వ్యవస్థ కు చుట్టుపక్కల ఉన్న సమాజానికి అనేక సేవలు అందించారని ఆయన కొనియాడారు ఆయన లేని లోటు న్యాయవాదులు ఈ సమాజానికి సేవలు అందించడంలో అడ్వకేట్స్ అందరూ తమ వంతు గా న్యాయవ్యవస్థకి సేవలు అందించాలని ఆయన అన్నారు తెలంగాణ బార్ కౌన్సిల్ నుంచి అందించే డబ్బులను త్వరగా అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కేమరామదాసు,ఐలూ జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య,యాదాసు యాదయ్య,గడ్డం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కోసం చర్యలు చేపట్టాలి

**– కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి**



**మే 15ప్రజా స్వేచ్ఛ ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి**
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 1లో కొంతమేర కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఇబ్బందికరంగా ఉందని నూతన డ్రైనేజ్ పైపులను నిర్మించాలని కాలనీవాసులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని కోరడంతో స్పందించిన కార్పొరేటర్ వెంటనే నూతన డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత జలమండలి మేనేజర్ సిరివెన్నెల తో కలిసి కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, పోచమ్మ దేవాలయం చైర్మన్ ప్రదీప్ రెడ్డి,లక్ష్మారెడ్డి,రాములు,బిక్షపతి సేటు,కాశిరెడ్డి నాయకులు సురేష్ కుమార్,జలమండలి సూపర్వైజర్ జయసింహ తదితరులు పాల్గొన్నారు

## శివయ్య ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

**-వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న నీలం మధు దంపతులు**
**-వేదాశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు**

**మే 15ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**
ఆ శివయ్య కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు గురువారం తమ 21వ సంవత్సర పెళ్ళి రోజును పురస్కరించుకొని నీలం మధు దంపతులు శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకులచే వేదఆశీర్వచనం అందుకున్నారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ శివుని ఆరాధనతో ఆ శివుడి కృపాకటక్షలు లభిస్తాయన్నారు. ఆ పరమశివుడి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## 75 సంవత్సరాల చరిత్ర తిరగరాసీనా కోలనుగూడ బీరప్పజాతర ......



**మహేశ్వరం,మే 15ప్రజా స్వేచ్ఛ**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలో కొలనుగూడ గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవీల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అంతకుముందు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించి అమ్మవారికి స్వామివార్లకు కళ్యాణ మహోత్సవం జరిపించడం జరిగింది ఈ సందర్భంగా బీరప్ప స్వామి కామారాతి దేవి ప్రత్యేక పూజలు భక్తులు మధ్య ఆధ్యాత్మిక శాంతిని పంచుకున్నారు అనంతరం మహోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హిందూ సంప్రదాయాలను కార్యక్రమాలను ప్రజల ఐక్యతను సంస్కృతులను గ్రామాలలో విలువలను పెంచుతాయి అని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమానికి కురుమ కులస్తులు పెద్ద కురుమ బండ శ్రీనివాస్,కురుమ సెల్వాజీ,రాసూరి కరణ్,కురుమ బండ వేణుగోపాల్ కృష్ణ, కురుమ బండ రాజు,కురుమ గోరికలబీరప్ప కురుమ బండ మల్లేష్ ,కురుమ కర్రే రామకృష్ణ ,బండ వేణు ,కురుమ బండ మహేందర్ మరియు కందుకూరు మండలం వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి భక్తులు శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి వేషాధారణలతో కులం కూడా గ్రామం అంగరంగ వైభవంగా జరిగింది.

## నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

**– భూమి పూజలో పాల్గొన్న కందుకూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్**


**మహేశ్వరం,మే 15ప్రజా స్వేచ్ఛ**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అన్నొజిగూడ గ్రామం నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉంటుందని కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామంలో ఆర్థిక స్థోమత లేక నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి కి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ . ఈ కార్యక్రమం లో అన్నోజిగూడ మాజీ సర్పంచ్ దశరథ్ కాంగ్రెస్ మండల్ నాయకులు ఢిల్లీ కృష్ణ ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు లు సుధాకర్ లబ్ధిదారులు సవిత శ్రీనివాస్ గ్రామ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ పర్యాటక ప్రాంతంగా కాళేశ్వరం

**-అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి**
**- రూ.200 కోట్ల నిధులు మంజూరు చేస్తా..**
**- త్వరలో గోదావరి, కృష్ణా పుష్కరాలు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**- సరస్వతీ పుష్కరాలను ప్రారంభించిన సీఎం, మంత్రులు**



**భూపాలపల్లిమే 15ప్రజా స్వేచ్ఛ**
కాళేశ్వరంను ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని, ఇందుకోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని, మంత్రి శ్రీధర్ బాబు అడిగిన రూ.100 కోట్లు కాకుండా రూ.200కోట్ల నిధులు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో సరస్వతీ పుష్కరాల ప్రారంభానికి గురువారం సాయంత్రం కాళేశ్వరం విచ్చేసిన ముఖ్యమంత్రి సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీని పరిశీలించారు. అనంతరం 17 అడుగుల ఏకశిలా సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. భక్తుల వసతి కోసం నిర్మించిన గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. సరస్వతి ఘాట్‌ను ప్రజలకు అంకితం చేశారు. అనంతరం పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని, శుభానందదేవిని, ప్రౌఢ సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత సరస్వతి ఘాట్‌లో పుష్కరాలపై ప్రసంగించారు. రాష్ట్రంలో నదులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయమని సీఎం తెలిపారు. ప్రపంచంలో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేసిన పీవీ నరసింహారావు మంథని బిడ్డ అని అన్నారు. అ తదుపరి శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించారని గుర్తుచేశారు. మంథని నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం కష్టపడే శ్రీధర్ బాబు.. రాష్ట్రంలో లక్షల కోట్లు విదేశీ, స్వదేశీ పెట్టుబడులను పెట్టించడం, ప్రయివేట్ రంగంలో వేల కోట్ల పెట్టుబడులను తేవడం ద్వారా రాష్ట్రం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. త్వరలో జరగబోయే గోదావరి, కృష్ణా పుష్కరాలను, సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గ్రీన్ ఛానల్‌లో నిధులు విడుదల చేస్తామని తెలిపారు. సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర శాఖల అధికారులను సీఎం అభినందించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాబోయే 11 రోజుల పాటు జరిగే పుష్కరాలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## విధి నిర్వహణనే కర్తవ్యంగా పని చేసే ఉత్తమ అధికారి జియాఉద్దిన్



**మే 15ప్రజా స్వేచ్ఛ హైద్రాబాద్ ప్రతినిధి**
విధి నిర్వహణనే కర్తవ్యంగా క్రమ శిక్షణతో పని చేసి అందరి మన్ననలను పొందిన ఉత్తమ అధికారి మహ్మద్ జియావుద్దిన్ అని డిప్యూటీ సీఈఓ తిరుపతమ్మ,బి మీనా తెలిపారు. సికింద్రాబాద్ లోని ఆర్టీసీ డిప్యూటీ సీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్(ఫైనాన్స్) గా పని చేస్తున్న మహ్మద్ జియావుద్దిన్ అకౌంట్స్ అధికారిగా పదోన్నతి పొంది కరీంనగర్ కు బదిలీ కావటంతో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాలు,పూల మాలలతో ఘనంగా సన్మానించారు ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించటంతో పాటు తోటి ఉద్యోగులను కుటుంబ సభ్యులతో సమానంగా భావిస్తు అందరి మన్ననలు పొందిన ఆదర్శ ఉద్యోగి జియావుద్దిన్ అని కొనియాడారు. ఆర్టీసీ సంస్థనే ప్రాణంగా భావించి అభివృద్ధే లక్ష్యంగా చిరునవ్వుతో సమస్యలను పరిష్కరించే ఉత్తమ అధికారి జియావుద్దిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది బండి స్వామి,వెంకటయ్య,నీల శ్రీశైలం,నిరంజని,అబ్బయ్య, సత్తయ్య, చారి,విష్ణు దాసు, తదితరులు పాల్గొన్నారు..

## క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్**



**మే 15ప్రజా స్వేచ్ఛ రామన్నపేట ప్రతినిధి**
ఈనెల 20వ తేదీన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన సందర్భంగా అతని కుమారుడు వేముల విపుల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే వాలీబాల్, కబడ్డీ,క్రికెట్ టోర్నమెంట్ నకరేకల్ లో ప్రారంభిస్తున్నామని రామన్నపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ తెలిపారు. 18 వ తారీకు లోపు ఆసక్తి కల క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నకిరేకల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు పున్న అమరేందర్,నోముల ప్రవీణ్, క్రాంతి,శివ,రవి,సాయి సాయి, అజార్,రిజ్వాన్,యశ్వంత్, కృష్ణ,మచ్చ గిరి,రంజిత్ సునీల్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**మే 15ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి**
ఎస్ఎస్సి పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన వనపర్తి మండలం,కిష్ట గిరి గ్రామానికి చెందిన బీ ఆర్ యస్ పార్టీ నాయకులు ఎం ఆంజనేయులు కుమార్తె ఎం.నవ్య. ఈ విద్యార్థి నాగర్ కర్నూల్ జిల్లాలో ఉర్కొండ పెట్ ఎంజేబి స్కూల్ సెకండ్ గా 557 మార్కులు రావడం జరిగింది విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగినది భవిష్యత్తులో మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. లక్ష్యాన్ని నిర్ణయించుకొని కృషిచేస్తే జీవితం లో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి దేశ,విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారి ఉదాహరణలు గుర్తుచేశారు. మాజీమంత్రి వెంట ధర్మ నాయక్ వెంకటయ్య మాజీ సర్పంచ్ కొండయ్య చిట్యాల రాము అంజి తదితరులు పాల్గొన్నారు.

## రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసహాయం



**టేక్మాల్ ప్రతినిధి మే 15ప్రజా స్వేచ్ఛ**
పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని గౌరవ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహా గారి కూతురు త్రిష రాజనర్సింహ అన్నారు. గురువారం రోజు టేక్మాల్ మండలం పరిధిలోని కుసంగి గ్రామానికి చెందిన పీరని ప్రమీల అనే పేద మహిళలకు రాజనర్సింహా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ వారి యొక్క కుటుంబ పరిస్థితిని త్రిషమ్మ గారికి వివరించారు. వెంటనే స్పందించిన త్రిషమ్మ రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సహాయం అందజేశారు. అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందజేసిన త్రిషమ్మ గారికి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్ కుసంగి గ్రామ పెద్దలు,యువజన నాయకులు ప్రేత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు రామగాళ్ల అంజయ్య,గ్రామ పార్టీ అద్యక్షులు సుబ్బారావు,పెద్దలు మొగుల్ రెడ్డి,నారాయణ గౌడ్,డాకూరి లక్ష్మయ్య,సత్య గౌడ్,బేగరి గోపాల్, బాలుసాయిని పొచయ్య,బుడ్డోళ్ల సంగయ్య,కర్రోల్ల మొగులయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,రాజు,గంగయ్య,యాదయ్య,బాల్ రాజు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## నష్టాల్లో మొదలైన మార్కెట్లు..

### 106 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. బ్లూ చిప్ స్టాక్స్, ఆసియా మార్కెట్లలో ప్రతికూల పవనాల నేపథ్యంలో నష్టాల్లో మొదలయ్యాయి. 30 షేర్ల బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ ప్రారంభ ట్రేడింగ్‌లో 106.78 పాయింట్లు పతనమై.. 81,223.78 పాయింట్లకు చేరుకుంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 38.45 పాయింట్లు తగ్గి.. 24,628.45 పాయింట్లకు చేరుకుంది. ప్రస్తుతం సెన్సెక్స్ 280.95 పాయింట్లు తగ్గి.. 81,049.61 పాయింట్ల వద్ద కొనసాగుతుంది. నిఫ్టీ 58.85 పాయింట్ల తగ్గి 24,608.05 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. సెన్సెక్స్‌లో పవర్ గ్రిడ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, సన్ ఫార్మా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లు నష్టాలను చవిచూశాయి. టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్ లాభాలను నమోదు చేశాయి. ఇదిలా ఉండగా.. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIs) బుధవారం రూ.931.80 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా కోస్పి, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ నష్టాలతో ట్రేడవుతున్నాయి.

# మళ్లీ పడిపోయిన పసిడి.. గరిష్టం నుంచి భారీగా తగ్గుదల..

దేశంలో గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నేడు (మే 15, 2025న) పసిడి ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. ఇదే సమయంలో వెండి ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతుండటం విశేషం. ఈ ధరల నేపథ్యంలో హైదరాబాద్, విజయవాడలో తాజాగా 24 క్యారెట్ల పసిడి ధర రూ.2130 తగ్గిపోగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1950 స్థాయిలో తగ్గింది. ఈ క్రమంలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.93,930 స్థాయికి చేరుకోగా, 22 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ.86,100గా ఉంది.

**దేశంలోని ఇతర నగరాల్లో బంగారం ధరలు**

న్యూఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ.94,080 కాగా, 22 క్యారెట్ బంగారం రేటు రూ. 86,250గా ఉంది.

ముంబై, చెన్నై, కోల్ కత్తా, బెంగళూరు, భువనేశ్వర్ ప్రాంతాల్లో 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.93,930 ఉండగా, 22 క్యారెట్ పసిడి రూ.86,100గా ఉంది.



నగరాలను బట్టి ఈ ధరలు కాస్త మారుతుంటాయి. కానీ ఇది సాధారణంగా మార్కెట్ డిమాండ్, పన్నులు, సరఫరా, ఇతర ఆర్థిక కారకాలపై ఆధారపడి ఉంటుంది.

**వెండి ధరలు**

ఇక వెండి ధరలు మాత్రం ప్రస్తుతం స్థిరంగా ఉన్నాయి. మే 15, 2025న ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.97,000గా ఉంది. ఇది గత 24 గంటలలో ఏ మార్పు లేకుండా ఉంది.

**బంగారం, వెండి ధరల ప్రభావం**

బంగారం, వెండి ధరలు భారతీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావితం చూపిస్తాయి. ఎలాగంటే ఈ ధరలు పెరిగితే లేదా తగ్గితే, దానికి సంబంధించిన చెల్లింపులలో మార్పులు వస్తాయి. బంగారంను అనేక మంది కూడా పెట్టుబడి సాధనంగా భావిస్తున్నారు. దీంతో దీనికి క్రమంగా డిమాండ్ పెరుగుతోంది. వెండి కూడా వినియోగంలో ప్రస్తుతం ప్రధాన వస్తువులలో ఒకటిగా మారింది. ప్రత్యేకంగా బంగారం ధరలు పెరిగితే అనేక మంది వెండి వైపు మొగ్గు చూపుతారు. వీటి కొనుగోళు ఒక్కసారిగా పెరిగితే ధరలు, కొనుగోళ్ల విషయంలో కూడా మార్పులు వస్తాయి

# కొనసాగుతున్న క్రెటా హవా

### టాప్-10 మాడళ్లలో తొలిస్థానంలో హ్యుందాయ్ మాడల్

న్యూఢిల్లీ,


కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ హవా కొనసాగుతున్నది. గత నెలలో దేశవ్యాప్తంగా అమ్ముడైన టాప్-10 మాడళ్లలో మారుతికి చెందిన ఏడు కార్లకు చోటు లభించింది. కానీ, మొదటి స్థానంలో హ్యుందాయ్‌కు చెందిన క్రెటా ఈసారి తొలి స్థానాన్ని దక్కించుకున్నట్టు దేశీయ వాహన తయారీదారుల సంఘం(సియామ్) తాజాగా వెల్లడించింది. టాప్-10 కార్లు, ఎస్‌యూవీలలో 17 వేల యూనిట్లతో క్రెటా తొలి స్థానంలో నిలిచింది. క్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన 15,447 యూనిట్లతో పోలిస్తే 10 శాతం పెరిగాయని తెలిపింది. ఆ తర్వాతి స్థానాల్లో మారుతికి చెందిన డిజైర్, బ్రెజ్జా, ఎర్టిగాలకు చోటు




లభించగా.. మహీంద్రాకు చెందిన స్కార్పియో ఆ తర్వాతి స్థానం లభించింది. టాప్-10 జాబితాలో టాటా మోటర్స్‌కు చెందిన వాహనాలకు చోటు లభించలేదు. గత నెలలో మొత్తంగా 1.60 లక్షల యూనిట్ల ఎస్‌యూవీలు అమ్ముడయ్యాయి.

# జూన్‌లో ఇంగ్లండ్ పర్యటన..లేడీ సెహ్వాగ్‌కు పిలుపు..!

ముక్కోణపు సిరీస్ విజయోత్సాహంలో ఉన్న భారత మహిళల జట్టు మరో సిరీస్‌కు సిద్ధమవుతోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా జూన్‌లో ఇంగ్లండ్ పర్యటన లో వన్డే, టీ20 సిరీస్ ఆడనుంది. దాంతో, ఈ పర్యటన కోసం భారత సెలెక్టర్లు గురువారం స్క్వాడ్‌ను ప్రకటించారు. 'లేడీ సెహ్వాగ్'గా పేరొందిన షఫాలీ వర్మ టీ20 స్క్వాడ్‌లో చోటు దక్కించుకుంది. తద్వారా దాదాపు ఏడాది విరామం తర్వాత షఫాలీ నీలిరంగు జెర్సీ వేసుకోనుంది. ఇంగ్లండ్ పర్యటనలో భారత్.. 5 టీ20లు, 3 వన్డేలు ఆడనుంది. సుదీర్ఘమైన ఈ సిరీస్ కోసం సెలెక్టర్లు సీనియర్లతో, ఆల్‌రౌండర్లతో కూడిన పటిష్ఠమైన స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. ఈమధ్యే శ్రీలంక గడ్డపై ముగిసిన ముక్కోణపు సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన విజయంలో కీలక పాత్ర పోషించిన స్నేహ్ రానా రెండు ఫార్మట్లకు ఎంపికైంది. వన్డేల్లో మాత్రమే ఆడుతున్న యస్తికా భాటియా, ఆల్‌రౌండర్ హర్లీన్ డియోల్ టీ20 స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నారు. జూన్ 28న ట్రెంట్ బ్రిడ్జ్‌లో భారత్, ఇంగ్లండ్ తొలి




టీ20 ఆడనున్నాయి. ఆ తర్వాత జూలై 22న ఇరుజట్ల మధ్య తొలి వన్డే జరుగనుంది.

**వన్డే స్క్వాడ్ :** హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ్ రానా, శ్రీ చరణి, సుచీ ఉపాధ్యాయ్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గాడ్, సయాలీ సత్గరే.

**టీ20 స్క్వాడ్ :** హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ్ రానా, శ్రీ చరణి, సుచీ ఉపాధ్యాయ్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గాడ్, సయాలీ సత్గరే.

# ఇంగ్లండ్ మాస్టర్ ప్లాన్.. టీమిండియా సిరీస్‌కు పేస్ అస్త్రం..!

న్‌లో భారత జట్టుతో జరుగబోయే సిరీస్‌కోసం ఇంగ్లండ్ పక్కాగా సన్నద్ధమవుతోంది. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గైర్హాజరీలోని టీమిండియాకు చెక్ పెట్టేందుకు బెన్ స్టోక్స్ బృందం పకడ్బందీ వ్యూహ రచన చేస్తోంది. ఈ క్రమంలో ఆ దేశ బోర్డు మాజీ పేసర్ టిమ్ సౌథీ ని తమ కోచింగ్ సిబ్బందిలో చేర్చుకుంది. భారత్‌పై మెరుగైన రికార్డు కలిగిన అతడిని 'స్పెషలిస్ట్ స్కిల్స్ కన్సల్టంట్' గా నియమించింది. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ అయిన సౌథీ మూడు ఫార్మట్లకు తన సేవలు అందించనున్నాడు. ట్రెంట్‌బ్రిడ్జ్‌లో జింబాబ్వే తో జరగనున్న ఏకైక టెస్టుతో ఈ కివీస్ మాజీ కెప్టెన్ తన బాధ్యతల్లో మునిగిపోనున్నాడు. 'టీమిండియాతో టెస్టు సిరీస్ వరకూ సౌథీ స్పెషలిస్ట్ స్కిల్స్ కన్సల్టంట్‌గా కొనసాగుతాడ'ని గురువారం ఇంగ్లండ, వేల్స్ క్రికెట్



బోర్డు వెల్లడించింది.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌లో భాగంగా ఇంగ్లండ్ జట్టు భారత్‌తో తలపడనుంది. కీలకమైన ఈ సిరీస్‌ను బోర్డు ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. అందుకే.. అనుభవజ్ఞుడైన మాజీ పేసర్ టిమ్ సౌథీకి ప్రత్యేక బాధ్యతలు అప్పగించింది. సుదీర్ఘ ఫార్మాట్‌లో అతడు ఇంగ్లండ్ పేస్ బౌలర్లను మరింత రాటుదేలుస్తాడనే ఈసీబీ భావిస్తోంది. మరోవైపు ది హండ్రెడ్ లీగ్ లో ఆటగాడిగాను సౌథీ బరిలోకి దిగనున్నాడు. బర్మింగ్‌హామ్ ఫీనిక్స్ ఫ్రాంచైజ్ ప్రధాన పేసర్‌గా ఆడనున్నాడు.

**చిరస్మరణీయ విజయంలో**

న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ అయిన సౌథీ నిరుడు డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. టీమిండియాపై చిరస్మరణీయ సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన అతడు.. కివీస్ తరఫున అత్యధిక వికెట్ల వీరుడిగా పేరొందాడు. మూడు ఫార్మాట్లలో తన పేస్ పవర్ చేపించిన ఈ స్పీడ్‌స్టర్ వన్డేల్లో 221 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో 391, టీ20ల్లో 164 వికెట్లు సౌథీ ఖాతాలో ఉన్నాయి.

# స్పోర్ట్స్

## టెస్టుల్లో సంచలనం..

### నంబర్ 1 ఆల్‌రౌండర్‌గా ఆల్‌టైమ్ రికార్డు..!



భారత సీనియర్ క్రికెటర్ రవీంద్ర జడేజా టెస్టుల్లో చెక్కుచెదరని రికార్డు నెలకొల్పాడు. అత్యధిక రోజులు నంబర్ 1 ర్యాంక్‌లో కొనసాగిన ఆల్‌రౌండర్‌గా జడ్డూ చరిత్ర సృష్టించాడు. మూడేళ్ల క్రితం అగ్రస్థానం కైవసం చేసుకున్న జడేజా ఇప్పటికీ టాప్‌లోనే ఉన్నాడు. మే 14వ తేదీ నాటికి అతడు నంబర్ 1గా 1,151 రోజులు పూర్తి చేసుకున్నాడు. 144 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఇంతకాలం అగ్రస్థానంలో ఉన్న ఆల్‌రౌండర్ జడేజానే కావడం విశేషం. జడేజా 2022 మే 9న ఐసీసీ పురుషుల టెస్టు ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో ప్రథమ స్థానం సాధించాడు. వెస్టిండీస్ ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్ ను దాటేసి అతడు మొదటి ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం టీమిండియా హీరో ఖాతాలో 400 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. బంగ్లాదేశ్ కుర్రాడు మెహిదీ హసన్ మిరాజ్ 327 రేటింగ్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో జడేజా టీమిండియాకు కొండంత ఆస్తిలా మారాడు. బ్యాటుతో, బంతితో రాణిస్తూజట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడీ సీనియర్ ఆల్‌రౌండర్. ఇప్పటివరకూ 80 టెస్టులు ఆడిన జడ్డూ 3,370 పరుగులు సాధించాడు. నాలుగు శతకాలు, 22 అర్ధ సెంచరీలు అతడి బ్యాట్ నుంచి జాలువారాయి. ఇక బంతితో ప్రత్యర్థి బ్యాటర్లను ఇరుకున పెడుతూ 323 వికెట్లు పడగొట్టాడు జడ్డూ. ఏకంగా 13సార్లు నాలుగు వికెట్లు.. 14 సార్లు 5 వికెట్ల ప్రదర్శన కనబరిచాడీ లెఫ్ట్ హ్యాండర్.

**జడ్డూనే కీలకం**

గత పదేళ్లలో స్పిన్నర్ అశ్విన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు లేకుండా తొలిసారి భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ జరుగబోయే 5 టెస్టుల సిరీస్‌లో టీమిండియాకు జడేజా కీలకం కానున్నాడు. అక్కడి పరిస్థితులపై అవగాహన ఉన్న ఈ ఆల్‌రౌండర్ స్పిన్ యూనిట్‌ను సమర్థంగా నడిపించే బాధ్యత తీసుకోనున్నాడు. అంతేకాదు కుర్రాళ్లలో ఆత్మవిశ్వాసం నింపుతూ పెద్దన్నలా వ్యవహరించాల్సి ఉంటుంది.

మే 2025

ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA www.prajaswecha.com

# భారీ ధరకు అమ్ముడుపోయిన నాని 'ది ప్యారడైజ్" ఆడియో రైట్స్

హిట్ 3తో సూపర్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్ . దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటంతో పాటలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ఆడియో హక్కులు భారీ ధరకు అమ్ముడుపోయినట్లు తెలుస్తుంది. ప్రముఖ మ్యూజిక్ కంపెనీ సరిగమ మ్యూజిక్ రూ. 18 కోట్లకు "ది ప్యారడైజ్" ఆడియో రైట్స్‌ని దక్కించుకున్నట్లు సమాచారం. నాని కెరీర్‌లో ఒక సినిమా ఆడియో హక్కులకు ఇంత పెద్ద మొత్తం రావడం ఇదే మొదటిసారి అని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా విడుదల కాకముందే ఆడియో హక్కులు ఇంత పెద్ద మొత్తానికి అమ్ముడుపోవడం చిత్ర యూనిట్‌కు ఉత్సాహాన్నిచ్చింది.ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ మరియు స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.




# పెళ్లి కాకుంటే ఆ హీరోతో డేటింగ్..

## -అనసూయ ఇంత ఓపెన్‌గా చెప్పేసింది ఏంటి?



అందాల ముద్దుగుమ్మ అనసూయ న్యూస్ రీడర్‌గా కెరియర్ మొదలు పెట్టి, ఆ తర్వాత యాంకర్ గా మారింది. జబర్ధస్త్‌తో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న తర్వాత సినిమాలలోకి అడుగుపెట్టింది. 2003లో మొదటి సారి తెరపై కనిపించిన అనసూయ దాదాపు 13 సంవత్సరాల తర్వాత 'సోగ్గాడే చిన్ని నాయనా' చిత్రంలో నాగార్జునతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అందులో అనసూయ నటనకి మంచి మార్కులే పడ్డాయి. ఇక అదే సంవత్సరం అనసూయ చేసిన 'క్షణం' చిత్రం కూడా మంచి ఆదరణ పొందింది. ఇక నటిగా అనసూయ స్థాయిని పెంచిన చిత్రం రంగస్థలం కాగా, ఇందులో రంగమ్మత్త పాత్ర ఆమె కెరీర్‌లో మైల్ స్టోన్‌గా నిలిచింది.ప్రస్తుతం టీవీ షోలతోపాటు కొన్ని సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తున్నారు అనసూయ భరద్వాజ్.అయితే అనసూయ తాజాగా ఓ బుల్లితెర కార్యక్రమంలో తన కెరీర్ గురించి మాట్లాడుతూ టాలీవుడ్ హీరోలపై సరదాగా కామెంట్స్ చేసింది. యాంకర్ రవి, శ్రీముఖి హోస్ట్ చేసిన టీవీ షోలో టాస్క్ ప్రకారం అడిగిన ప్రశ్నలన్నింటికి నిజాయితీగా సమాధానం చెప్పాలి. లేదంటే పచ్చి మిరపకాయ తినాల్సి వస్తుంది అని యాంకర్ రవి, శ్రీముఖి తెలిపారు. దీంతో అనసూయ ఛాలెంజ్ ని యాక్సెప్ట్ చేసింది. ఇక రవి ప్రశ్నిస్తూ మీకు ఒకవేళ పెళ్లి కాకుంటే టాలీవుడ్ లో ఏ హీరోతో డేటింగ్ చేసేవారు అని అడగ్గా, దానికి ఏ మాత్రం ఆలోచించకుండా రామ్ చరణ్ అని సమాధానం చెప్పింది. అలానే అడవి శేష్ గురించి కూడా కామెంట్స్ చేస్తూ.. శేష్ షూటింగ్ లొకేషన్ లో మిలిటరీ ఆఫీసర్ లాగా స్ట్రిక్ట్ గా ఉంటారు. అడవి శేషు అలా ఉండడం వల్లే క్షణం కానీ, అతని ఇతర చిత్రాలు కానీ విజయం సాధిస్తున్నాయంటూ ప్రశంసలు కురిపించింది. ఇక ఇదే షోలో తన భర్త శశాంక్ భరద్వాజ్ గురించి మాట్లాడుతూ.. ఆయనలో ఉన్న ఒకే ఒక్క నెగిటివ్ క్వాలిటీ షార్ట్ టెంపర్ అని పేర్కొంది. మిగిలిన అన్ని విషయాల్లో తన భర్త మిస్టర్ పర్ఫెక్ట్ అంటూ ప్రశంసలు కురిపించింది. తన పేరు గురించి కూడా ప్రస్తావిస్తూ.. మొదట తన తల్లి తనకి పవిత్ర అనే పేరు పెట్టాలనుకుంది. అందుకే పవిత్ర అనే పేరు కూడా తనకిష్టమని అనసూయ తెలిపింది.

# టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ గా భాగ్యశ్రీ..

## వరుస సినిమాలతో బిజీ బిజీగా. ..



రవితేజ హీరోగా వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాతో హీరోయిన్?గా టాలీవుడ్ అరంగ్రేటం చేసింది సొగసరి భామ భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా డిజాస్టర్ అయినప్పటికీ.. తన అందం, సొగసు చూపి తెలుగు కుర్రాళ్ల క్రాష్ లిస్ట్?లో చేరిపోయింది ఈ బ్యూటీ.దింతో ఈ ముద్దుగుమ్మకి తెలుగులో వరుస అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం ఒకటి విజయ్ దేవరకొండకి జోడిగా నటించిన కింగ్?డమ్ మూవీ షూటింగ్ కంప్లైట్ అయింది. ఇది ఈ ఏడాది జులై 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.అలాగే దుల్కర్ సల్మాన్ సరసన కాంత అనే పీరియడ్ డ్రామా సినిమా చేస్తుంది ఈ బ్యూటీ. సెల్వమణి సెల్వరాజ్ ఈ చిత్రానికి దర్శకుడు. రానా దగ్గుబాటి, ప్రశాంత్ పొట్లూరి, జోన్ వర్గీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రమిది.వీటితో పాటు రామ్ పోతినేని హీరోగా తెరకెక్కుతున్న ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాలో కథానాయికగా నటిస్తుంది భాగ్యశ్రీ. బయోపిక్ అఫ్ ఫ్యాన్ అనే ట్యాగ్?లైన్?తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ దర్శకుడు పి. మహేష్ బాబు.చేతిలో ఉన్న ఈ మూడు సినిమా కంప్లీట్ అవ్వకముందే ప్రభాస్ సరసన ఓ సినిమాలో హీరోయిన్?గా సెలెక్ట్ అయింది అనే సమాచారమే. ఇది నిజమైతే భాగ్యశ్రీ స్టార్ అయిపోవడం పక్క. చూడాలిక టాలీవుడ్?లో ఈమె జర్నీ ఎలా సాగనుందో.




# గురూజీ డైరక్షన్‌లో సామ్..

## ఈ కాంబోలో మూవీకి ఆలియా సాయం..

త్రివిక్రమ్ డైరక్షన్‌లో సమంత అనగానే అందరికీ వరుసగా సినిమాల పేర్లు గుర్తుకొచ్చేస్తాయి. అత్తారింటికి దారేది, సన్నాఫ్ సత్యమూర్తి, అఆ.. ఇలా వారి కాంబోలో సూపర్ హిట్ మూవీస్ ఉన్నాయి. ఆ తర్వాత త్రివిక్రమ్‌కి సమంత అందుబాటులోకి రాలేదా?అదీ సంగతి... ముంబైలోనే సామ్ బిజీగా ఉంటే, గురుజీ ఇక్కడ సినిమా ఎలా చేయాలి? అంటారా? త్రివిక్రమ్ మంచి స్క్రిప్ట్ రాస్తే నేనెందుకు చేయనని సమంత చేసిన సైగల్ని కూడా గమనించాలి మనం... సో గురూజీ జబర్దస్త్ స్క్రిప్ట్ రాస్తే... చేయడానికి నేను రెడీ అని ఆలియా సాక్షిగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు సామ్. అప్పటి నుంచి ఆ జబర్దస్త్ లైన్ గురించి ఆలోచించారేమో గురుజీ ఇప్పుడు స్క్రిప్ట్ ఫైనల్ చేశారటఅల్లు అర్జున్ – అట్లీ సినిమా కంప్లీట్ అయ్యే సరికి టైమ్ పడుతుంది. ఈ గ్యాప్‌లో వెంకటేష్‌తో త్రివిక్రమ్ సినిమా ఉండొచ్చనే టాక్ నడిచింది. అయితే లేటెస్ట్ గా సామ్ ప్రాజెక్ట్ గురించి టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఇంతకీ గురూజీ నెక్ట్స్ స్టెప్ ఎటు... వెంకటేష్‌తోనా? సామ్‌తోనా?ఇటీవల సమంత కూడా తెలుగు వరుస సినిమాలు సిద్ధమని తాను నిర్మాతగా చేసిన శుభం సినిమా ప్రొమోషన్స్ సమయంలో వెల్లడించారు. ఆమె నిర్మాతగా ప్రస్తుతం తెలుగులో మా ఇంటి మహాలక్ష్మి సినిమా చేయడానికి సిద్ధం అవుతున్నారు. అలాగే త్రివిక్రమ్ మూవీ చేసే ఛాన్స్ లేకపోలేదు.

# థగ్ లైఫ్ కొత్త అప్డేట్ ఇదే



కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హై-ఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా ' థగ్ లైఫ్' జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా చెన్నైలో జరగాల్సిన ఆడియో వేడుక పోస్టుపోన్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త అప్డేట్ ఇస్తూ మేకర్స్ ఓ ప్రకటన చేశారు. మే 17న థగ్ లైఫ్ ట్రైలర్ ఆన్‌లైన్‌లో విడుదల కానుంది. మే 24న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ఆడియో లాంచ్ జరగనుంది. 29న విశాఖపట్నంలో తెలుగు వెర్షన్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. అంతకు ముందు, చెన్నైలోని సాయిరామ్ కాలేజీలో సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇస్తూ ఆడియో లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. తెలుగులో కమల్ హాసన్ కి హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. తెలుగు ఆడియన్స్ అందరినీ కలవాలని కమలహాసన్ ఈ సినిమాని అగ్రెసివ్ గా ప్రమోట్ చేయబోతున్నారు. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492